

2లో

## భూ ఆక్రమణల పై విచారణ జరిపిన సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 21 మంగళవారం సంపుటి : 29 సంచిక : 18

# ఎమ్మెల్యే తాటిపర్తి కి ఘన స్వాగతం పలికిన దోర్నాల జనం





అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల(జనవరి 20)

మండల పరిధిలో జరిగిన పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నటరాజు సెంటర్ నందు ఎమ్మెల్యే చంద్రశేఖర్ ను శాలువా, పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కడప రాజు పల్లి గ్రామంలో వైసీపీ నాయకుడు గోనుగుంట్ల నాగేశ్వరరావు కుమార్తెల ఓణీల ఫంక్షన్ కు హాజరై అక్కడ ఆయన వారిని పార్టీ నాయకులతో కలసి ఆశీర్వదించారు.రావిక్రింది సుబ్బలక్ష్మమ్మను పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ద దోర్నాల పట్టణంలోని ఆర్యవైశ్య సీనియర్ వైసీపీ నాయకుడు 2లో

# రోడ్డు ప్రమాదల రహితంగా మార్చేందుకు నిరంతర కృషి చేస్తాం



**- జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**

**- వ్యవసాయ కూలీలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసేలా చొరవ చూపిన మార్కాపురం పోలీసులు**

అగ్ని న్యూస్,ఒంగోలు (జనవరి 20):

రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.ఇందులో భాగంగా సోమవారం మార్కాపురం పరిసర ప్రాంతాల్లో పలు పనుల సీజన్ నేపథ్యంతో వ్యవసాయ కూలీలు ఆటోలు, ఇతర సరుకు రవాణా వాహనాల్లో ఓవర్ లోడ్‌తో వెళ్తూ అదుపుతప్పి ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు.దీంతో పోలీసులు,రవాణా శాఖ అధికారులతో మాట్లాడి 8 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.జిల్లా పోలీసులు రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులతో పాటు పట్టణ,గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు.పోలీసులు స్థానిక ఆటో స్టాండ్‌లు, ట్రక్ యూనియన్ కార్యాలయాలు, మినీ గూడ్స్ వాహనాల స్టాండ్‌లలో డ్రైవర్లకు ఓవర్ లోడింగ్ వలన కలిగే రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహనాల చట్టాలపై అవగాహన కల్పిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాల్లో పరిమితి మించి ఓవర్ లోడింగ్ చేసినా సరుకు రవాణా వాహనాల్లో ప్రజారవాణా చేసినా చట్టపరమైన చర్యలు 2లో

## ఎమ్మెల్యే ముత్తుములకు ధన్యవాదములు తెలిపిన మాజీ సైనికులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 20):

పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని, మాజీ సైనికులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు.పట్టణంలోని నంద్యాల హైవే లోని మాజీ సైనికుల క్యాంటీన్ వద్ద సరైన రోడ్డు వసతి లేక, గుంతల రోడ్డుతో వారు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వెంటనే స్పందించి గుంతల రోడ్డు పై మట్టిరోడ్డు వేసి వారి సమస్యను పరిష్కారం చేశారు.ఈ సందర్భంగా మాజీ సైనికులు మాట్లాడుతూ 2లో

## కేతగుడిపిలో పశువైద్య శిబిరం



అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 20):మండలం లోని కేతగుడిపి గ్రామం నందు పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి కేతగుడిపి గ్రామ సర్పంచ్ డి. పెద్ద మస్తాన్ 15 వేల రూపాయలు విలువ చేసే మందులు వితరణ చేశారు. పశువైద్య డాక్టర్ సౌజన్య, గొర్రెలు, మేకలు,లేగ దూడలకు నట్టల నివారణ 2లో

## భూ ఆక్రమణల పై విచారణ జరిపిన సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 20): మండలం లోని బుడ్డపల్లి గ్రామం లో ప్రభుత్వ భూమి ఆక్రమణ కు గురి అయ్యిందని మీకోసం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు పిర్యాదు చేయగా, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయాను భూ అక్రమణలపై సమగ్ర విచారణ చేయాలనీ ప్రభుత్వం ఆదేశించింది. వెంటనే జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ కు ఆదేశాలు ఇవ్వడంతో, ఆయన సోమవారం హుటా హుటిన బుడ్డపల్లి గ్రామం లో భూ ఆక్రమణల పై సమగ్ర విచారణ జరిపారు.గ్రామంలో కొందరు వ్యక్తులకు గృహాలు లేవని ఆ భూమి ని పేదల గృహలకు ఇవ్వాలని కోరగా ఇండ్లు లేకుండా ఎవరైతే అర్హులు ఉంటారో వారు మాత్రమే అర్జీ ఇస్తే తదుపరి గృహల ఏర్పాటుకు స్థలాలు కేటాయిస్తామని, ఇండ్ల పట్టాలు ఇస్తామని తెలిపారు. అంతే కానీ ప్రభుత్వ భూములలో ఇష్టా రీతిగా నిర్మాణాలు చేపట్టరాధని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యూ విజయ భాస్కర్, వి ఆర్ ఓ కూనపులి ప్రకాశరావు, బుడ్డపల్లి టిడిపి నాయకులు నంద్యాల కాశయ్య, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తాటిపర్తి కి ఘన స్వాగతం పలికిన దోర్నాల జనం

మొదటి పేజి తరువాయి

రావికింది సుబ్బారావు సతీమణి మహాలక్ష్మమ్మ ఇటీవల తిరుపతి రుయా ఆసుపత్రి లో మోకాలి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటికి తిరిగి వచ్చిన సందర్భంగా ఆమెను శాసనసభ్యులు చంద్రశేఖర్, పార్టీ నాయకులతో కలసి పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో మండల వైసీపీ నాయకులు అమిరెడ్డి రామిరెడ్డి, వెన్నా వెంకటేశ్వర రెడ్డి, రావికింది రామారావు,అబ్దుల్ మజీద్, అల్లు రాంభూపాల్ రెడ్డి, మొద్దు తిరుపతిరావు, అల్లు వెంకటరమణారెడ్డి, దూదేకుల రసూల్, చంద్రకాంత్ నాయక్ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ముత్తుములకు ధన్యవాదములు తెలిపిన మాజీ సైనికులు

మొదటి పేజి తరువాయి

దేశ సైనికుల పట్ల ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఎంతో అభిమానంతో ఉన్నారని, తమకు సమస్య ఉందని తెలియగానే స్పందించి ఆర్మీ క్యాంటీన్ వద్ద రోడ్డు వేయించటం జరిగిందని వారికీ గిద్దలూరు మాజీ సైనికుల తరుపున కృతజ్ఞతలు తెలియచేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికుల అధ్యక్షులు కెప్టెన్ జి సి అంకన్న, కెప్టెన్, యంకోటారెడ్డి, నరేంద్ర ప్రసాద్, లక్ష్మి రంగయ్య, సతీష్, దేవసహాయం, అంకన్న, శ్యాంసన్, కే పి వెంకటేశ్వర్లు, బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, మాజీ సైనికులు తదితరులు పాల్గోన్నారు.

## కేతగుడిపిలో పశువైద్య శిబిరం

మొదటి పేజి తరువాయి

మందులు పంపిణి చేయటం జరిగింది. అలాగే పాడి రైతులకు సీజనల్ వ్యాధుల పై అవగాహనా,చూడి పరీక్షలు, గర్భ కోశ వ్యాదుల చికిత్స, నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్స్ కవిత, శ్వేత, మనోజ్, భార్గవి గోపాలమిత్ర రామయ్య, రాము గ్రామ ప్రజా ప్రతినిధులు బుర్రి మల్లయ్య,పి.వెంకట కృష్ణ,గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదల రహితంగా మార్చేందుకు నిరంతర కృషి చేస్తాం

మొదటి పేజి తరువాయి

తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజా భద్రత దృష్ట్యా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడంలో చొరవ చూపిన మార్కాపురం డిఎస్పీ యు. నాగరాజు, సీఐ సుబ్బారావు, యం వి ఐ మాధవరావు, మార్కాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ నరసింహులు, ఎస్సైలు సైదు బాబు, అంకమ్మ రావు, రాజమోహన్ రావు పట్ల వ్యవసాయ కూలీలు హర్షం వ్యక్తం చేసారు.

# రీ సర్వేని సద్వినియోగం చేసుకోండి

### - తహసీల్దార్ యు.విజయ భాస్కర్



అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 20):

మండలంలోని తర్లుపాడు గ్రామ ఇలాకాలో గల భూమిని ప్రభుత్వ ఆదేశాల మేరకు పైలెట్ ప్రాజెక్ట్ క్రింద రీ సర్వే చేయడం జరుగుతుందని తహసీల్దార్ యూ విజయ భాస్కర్ తెలిపారు అందులో భాగంగా సోమవారం తర్లుపాడు ఇలాకాలో రీ సర్వే ని ప్రారంభించారు. ఈ సర్వే మూడు విభాగాలుగా అధికారులు సర్వే చేస్తారని అన్నారు.మొదటిగా సర్వే నంబర్ 286 లో గల గాలి ఈశ్వరమ్మ, గాలి రాములమ్మ, గాలి సంధ్య భూములను రీ సర్వే చేసి హద్దులు చూపించటం జరిగింది. తర్లుపాడు ఇలాకాలో మొత్తం 1131 ఎకరాల భూమికి గానుప్రభుత్వ భూమి 373 ఎకరాలు, అసైన్ భూమి 25ఎకరాలు పట్టా భూమి 731 ఎకరాలు ఉందని రైతులు ఇచ్చిన నోటీసులు సమయానికి పొలం వద్దకు వచ్చి తమ భూమిని రీ సర్వే చేయించు కోవాలని తెలిపారు.రీ సర్వే కి రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీ ఆర్ ఓ ఆదినారాయణ, వీ ఆర్ ఓ షరీఫ్, విఆర్ ఓ శివ కాశీ, సర్వేయర్ రవళి, గుంటూ మనోహర్, ఎర్వ మస్తాన్, జి రవీంద్రారెడ్డి, టి వెంకటరెడ్డి, వి ఆర్ ఏ రంగయ్య, రసూల్, రైతులు పాల్గొన్నారు.

# దిగువమెట్ట అటవీ ప్రాంతంలో లారీ బ్రేక్ డౌన్


### - స్తంభించిన ట్రాఫిక్



అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 20): మండలంలోని దిగువమెట్ట అటవీ ప్రాంతంలో ఒక లారీ బ్రేక్ డౌన్ అయింది. దీంతో అదే ప్రాంతంలో మరో లారీకి టైర్లు పంచరై గిద్దలూరు టు నంద్యాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా బస్సులు లారీలకు రాక పోకలు ఇబ్బందిగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## అధికారుల మాటలకే పరిమితమైన బీసీ కార్పొరేషన్ రుణాలు



- ఇప్పటివరకు కూడా ఓపెన్ కానీ వెబ్సైట్
- దిక్కుతోచని స్థితిలో బీసీ నిరుద్యోగ యువత
- బీజేపీ నాయకులు పోసాని శ్రీరాములు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 20): ఈనెల 8వ తేదీ నుండి 16 తేదీ వరకు బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను బీసీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పెట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 52 రకాల ఉపాధి యూనిట్లు మంజూరు చేసింది. గత ప్రభుత్వం ఇటువంటి  బీసీ కార్పొరేషన్ లోన్లు మంజూరు చేయలేదని ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్నందుకు ప్రజలు సంతోషపడుతున్న తరుణంలో ఇప్పటివరకు కూడా వెబ్సైట్లో ఓపెన్ కాకపోవడంతో ప్రభుత్వం ఇచ్చిన గడువు అయిపోవడంతో స్వయం ఉపాధి పెట్టుకోవాలనుకున్న బీసీ నిరుద్యోగ యువత దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. కావున ప్రకాశం జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అలాగే రాష్ట్ర ప్రభుత్వం  బీసీ నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన విశ్రాంత ఆర్ ఐ అల్లూరయ్య




అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 20): మండలంలోని మొద్దులపల్లి గ్రామంలో రిటైర్డ్ ఆర్ ఐ కడెం అల్లూరయ్య సోమవారం వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్లూరయ్య మాట్లాడుతూ తన సొంత గ్రామంలో చలికాలం రాత్రి నిద్ర పోవడానికి ఇబ్బంది పడే వృద్ధులను గుర్తించి ప్రతి సంవత్సరం సంక్రాంతి నెలలో ఇలా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడక రాజగోపాల్, పల్లెబోయిన లక్ష్మీనారాయణ, లింగాల ఏడుకొండలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక..!

- పాఠశాల అభివృద్ధికి 1987-88 విద్యార్థులు 50 వేల రూపాయల చేయూత
- వయసును మరచి మైమరిచి పోయేలా చిందేసిన విద్యార్థులు





అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 20): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. 36 వసంతాల తరువాత అందరు కలవాలని పాత జ్ఞాపకాలు పదిలంగా మదిలో ఉంచుకున్న పూర్వ విద్యార్థులు మరల చిన్న నాటి జ్ఞాపకాలు నెమరు వేసుకోవాలని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. అందులో భాగంగా మొదటిగా పూర్వ విద్యార్థులు గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించి పాఠశాల వద్దకు చేరుకున్నారు. అనంతరం విద్యార్థులు తమ గురువులు అయిన యన్ సి కృష్ణారెడ్డి, గర్రె శ్రీనివాసులు వారిచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి ప్రార్ధనతో కార్యక్రమం ప్రారంభించారు.అనంతరం ఒక్కో పూర్వ విద్యార్థి తమ మిత్రుల గురించి పాఠశాల లో చేసిన అల్లర్లు చిలిపి చేష్టలు, లెక్కలు మాస్టారు చేతిలో తిన్న  దెబ్బలు గురించి ఒక్కోరుగా తమ చిగురించిన జ్ఞాపకాలను చెప్పుకొని ఆనంద కేళిలో తేలిపోయారు.అనంతరం తమ గురువులకు పూల మాలతో శాలువాతో సత్కరించి పాదాభివందనాలు తెలిపారు. దేశం లో ఎక్కడ లేని విధంగా తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కీర్తిని దేశ స్థాయిలో మారు మ్రోగేలా అన్ని ప్రభుత్వ పాఠశాలకు ఆదర్శంగా చూపించేలా అభివృద్ధి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ బాబు, పాఠశాల చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి ని శాలువాతో పూల మాలతో సత్కరించారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కి 50వేల ఆర్థిక సహాయం ప్రకటించారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ వయసు ను మరచి చిన్న తనంలోకి జారీ పోయి ఆట పాటల తో హొర్రెత్తించారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ల దినోత్సవం సందర్భముగా విద్యార్థులకు పోటీలు



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 20): జనవరి 25 న జరుగు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భముగా  జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జడ్పీ బాలుర పాఠశాల  నందు గల విద్యార్థులకు వ్యాసరచన, చర్చ, క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ చిరంజీవి తెలిపారు. సదరు పోటీలో విజేతలుగా నిలిచిన వారికి అలాగే మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం లోని మిగతా మూడు మండలాలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు లకు కలిపి మంగళవారం పట్టణం ఇదే పాఠశాల నందు సదరు పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. ఆ పోటీలలో గెలుపొందిన వారిని 23 న జిల్లా స్థాయిలో జరుగు పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఓటు యొక్క ప్రాముఖ్యతను తహసిల్దార్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు రాందాస్ నాయక్, శార్వాణి, హెచ్ఎం మునగాల చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఎమ్మెల్యే దామచర్ల కు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శాసనాల




అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 20): తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ కు రాష్ట్ర పార్టీ పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం ఒంగోలు లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుతూ ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పిఆర్సీ తండాలో పక్కా గృహాల నిర్మాణం చేపట్టాలని సబ్ కలెక్టర్ కు వినతి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(జనవరి 20): పుల్లల చెరువు మండలం చిన్న పిఆర్సి తండాలో నివసిస్తున్న పేదలకు పక్క గృహాల నిర్మాణం చేపట్టాలని లంబాడి బడుగు బలహీన వర్గాల వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు డి.మంత్రు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో 24 మంది కుటుంబాల మహిళలు తమకు ఇంటి స్థలము పక్కా గృహం నిర్మాణము కావాలని కోరుతూ సంతకం చేసిన అర్జీని మంత్రు నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పూర్ణకంటి తిరుమలయ్య మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో లంబాడి తండాలు ఎక్కువని, తండాలలో నివసిస్తున్న ఎస్టీలు నిరుపేదలని, ఈ తండాలలో నివసిస్తున్న పేద ప్రజలు అభివృద్ధికి నోచుకోకుండా ఉన్నారని,గత ప్రభుత్వము పేద ప్రజలకు ఇల్లు బిల్డింగులు కట్టిస్తున్నామని అనేక గొప్పలు చెప్పి మోసం చేసిందని, ఇల్లు లేక పేద ప్రజలు అద్దె ఇండ్లలో ఉంటు అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం ఇంటి స్థలాలు, పక్కా బిల్డింగులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పూర్ణకంటి తిరుమలయ్య, లంబాడి బలుగు బలహీన వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు డి.మంత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



అగ్నిన్యూస్,మార్కాపురం(జనవరి20):

ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 యూనియన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మార్కాపురం వారి కార్యాలయం లో సోమవారం ఉదయం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. నాగేశ్వరరావు చేతుల మీదుగా 1104 యూనియన్ డైరీ ఆవిష్కరణ, వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ఏపి ఈ ఈ యూనియన్- 1104 యూనియన్ మార్కాపురం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కే మల్లికార్జునరావు, సి హెచ్ రవికాంత్, డివిజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారెడ్డి సుబ్బారెడ్డి, డివిజనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే ఉస్మాన్ లు కలిసి కార్మికుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అలాగే ఇటీవల నూతనంగా నియమించబడ్డ నూతన డివిజన్ కార్యవర్గాన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను పరిచయం చేశారు.ఈ సందర్భంగా సంవత్సర కాలంగా ఆగి ఉన్న కార్మికుల సమస్యలను వేంటనే పరిష్కరించాలని, జూనియర్ లైన్ మన్ గ్రేడ్ -2 లకు వార్షిక ఇంక్రిమెంట్స్, ఎన్క్యాష్మెంట్ ఇప్పించాలని కోరారు.జే ఎ యం గ్రేడ్ 2 రెగ్యులరైజేషన్,విద్యుత్ ప్రమాదాల నివారించటానికి విద్యుత్ ఉద్యోగులకు భద్రత పరికరాలను విద్యుత్ ఉద్యోగులకు అందచేయాలని కోరారు. అలాగే పెండింగ్ కార్మికుల సమస్యలపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.పై అంశాలపై డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారు నా పరిధిలో ఉన్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని మిగతావి పర్యవేక్షక ఇంజనీర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా పని చేస్తానని తెలియజేసినారు. విద్యుత్ ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ విద్యుత్ కార్మికులందరూ కష్టపడి వినియోగదారునికి సేవ చేసి విద్యుత్ సంస్థ ను లాభాల బాటలో పయనించే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 నాయకులు టీ జాన్సన్, ఆర్ మోహన్ రావు నాయక్, ఎస్హెచ్ మునుస్వామి, ఎల్ కొండయ్య జి మంత్రు నాయక్, ఏ బాల నాగయ్య,, పి కాశయ్య, పి దస్తగిరి, రాంప్రసాద్, షేక్ అన్వర్ భాష, ఎన్. ఖాదర్ భాషా, పి రమణమూర్తి, మఖం జాషువా, , ఆర్ వెంకటేశ్వరా నాయక్, అధిక సంఖ్యలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# పేకాట స్థావరం పై దాడి



- నలుగురు వ్యక్తులు అరెస్ట్
- రూ.23,800 స్వాధీనం

అగ్నిన్యూస్,పెద్దారవీడు(జనవరి20): మండలంలోని రాజంపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పెద్దారవీడు ఎస్సై అనిల్ కుమార్ తన సిబ్బంది,ఎస్ బి ఏ ఎస్ ఐ మాల్యాద్రితో కలిసి రైడ్ చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 23,800 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. వీరిని కోర్టులోకి పరుస్తామని, మండలంలో ఎలాంటి చట్ట వ్యతిరేక పనులు చేసినా సహించేది లేదని పెద్దారవీడు ఎస్సై హెచ్చరించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## జనవరి 26 వ తేదీన జరిగే ట్రాక్టర్, బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జనవరి20): ఈ నెల 26వ తేదీన జరిగే ట్రాక్టర్, బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వీరారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో రైతు సంఘం నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు పరచాలని, ఢిల్లీ సరిహద్దుల్లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న వారిని కాపాడాలాని దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వం రైతుల డిమాండ్లను పరిష్కరించి, దళయవాదుల ప్రాణాలను కాపాడమని పదేపదే చేసిన విజ్ఞప్తి మేరకు చిట్ట చివరకు ఫిబ్రవరి 14వ తేదీన చర్చలకు కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించడం శుభ పరిణామన్నారు. ఇచ్చిన హామీని రాతపూర్వక హామీని అమలు చేయాలని కోరుతూ జనవరి 26న దేశవ్యాప్తంగా విత్తన చట్టాన్ని అమలు చేయాలని, రైతులపై పెట్టిన కేసులను ఉపసంహ రించుకోవాలని, 745 మంది పైగా మరణించిన రైతు కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, నూతనంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్టింగ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్లతో జనవరి 26వ తేదీన టాక్టర్లతో బైకులతో ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. జనవరి 26వ తేదీన జరిగే ట్రాక్టర్లు, బైక్ ర్యాలీల కార్యక్రమంలో రైతులు, రైతు సోదరులు, రైతు కూలీలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ దేశంలో ఉన్న రైతాంగానికి అనుకూలంగా ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత ఆశా జ్యోతైనపులుసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కోటకట్ల రిజర్వాయర్ ను, టీ 5 కాలును త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టిసిఎస్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.వి కృష్ణ గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య, నూర్జహాన్, ఏఐటియుసి నాయకులు ఆవుల యోగయ్య పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం




అగ్ని న్యూస్,పెద్దారవీడు (జనవరి 20):

మండలం లోని సానికవరం గ్రామంలో పంట కాలువ పూడిక తీత పనిని టెక్నికల్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ మొదలుపెట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్ చిన్న రంగయ్య గ్రామస్తులతో పనులు ప్రారంభించారు. పంట కాలువ పూడిక తీత వలన రానున్న వేసవి కాలం నీటి ఎద్దటిని నివారించవచ్చునని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యోగి రెడ్డి, రమణారెడ్డి, డీలర్ బుజ్జి, రవికుమార్,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టీసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



# బీజేపీ అధ్యక్ష ఎన్నికలలో పాల్గొన్న గిద్దలూరు బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 20):

రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు, జిల్లా ఆర్ ఓ షేక్ భాజీ ఆధ్వర్యం లో జిల్లా అధ్యక్షుల ఎన్నికకు నామినేషన్ ప్రక్రియ ఒంగోలు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయం లో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షులు పి వి శివా రెడ్డి,జిల్లా జనరల్ సెక్రటరీ నరాల శ్రీనివాస రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అ పి సెట్టి ఉదయ్ శంకర్, కొమరోలు మండల అధ్యక్షులు వి వెంకట రామిరెడ్డి,జిల్లా కార్యదర్శి రాజ శేఖర్,సీనియర్ నాయకులు సెగ్గం శ్రీనివాసులు,సీనియర్ నాయకులు పులి కృష్ణా రెడ్డి,మాజీ అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాసులు,సీనియర్ నాయకులు త్రోవగుంట శ్రీనివాసులు, బిజెవైయం జిల్లా అధ్యక్షులు దామోదర్,సీనియర్ నాయకులు కె నాగేశ్వర రావు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ అక్షర జ్ఞానం పొందాలి

## - ఎంపీడీవో శ్రీనివాసులు




అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 20):

రూరల్, గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి మహిళ అక్షర జ్ఞానం కలిగి ఉండాలని ఎంపీడీవో శ్రీనివాసు లు కోరారు. స్థానిక ఎస్సీ బీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళల కోసం నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రమంలో స్వచ్ఛందంగా మహిళలకు చదువు నేర్పించేందుకు ముందుకు వచ్చిన ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం వెలుగు ఏపీఎం పిచ్చయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ కుటుంబంలో మహిళ చదువుకున్న వ్యక్తి అయితే ఆ కుటుంబం అన్ని విధాల మంచి అభివృద్ధిని సాధిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని స్వచ్ఛందంగా మహిళలకు బోధించబోతున్న వాలంటీర్ ఉపాధ్యాయులను కోరారు. మహిళలు చదువు నేర్చుకోవడం వలన సమాజంలో అనేక ఉపయోగాలు ఉన్నాయని వారికి వివరించాలని తెలియజేశారు. మహిళలకు సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రభుత్వం పుస్తకాలను రూపొందించిందని తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన ఉల్లాస్ కార్యక్రమం బోధన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్, ఎంఈఓ రాందాస్ నాయక్, అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ ఝాన్సీ, సీసీలు నాగయ్య, మనోకుమారి, వివో ఏలు, వాలంటర్ టీచర్లు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు



అగ్ని న్యూస్, గిద్దలూరు (జనవరి 20):

రాచర్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం రాచర్ల ఎస్ఐ కోటేశ్వరరావు ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు అవగాహన కల్పిస్తున్నామని ఆటో డ్రైవర్లు పరిమితికి నుంచి రైతు కూలీలను కానీ ప్రయాణికులను కానీ తరలించరాదని తెలిపారు. అలానే ఆటో వెనుక భాగాన ఉండే డోర్లను ప్రతి ఒక్క ఆటో డ్రైవరు తమ ఆటో డోర్ ను ఎప్పుడు క్లోజ్ చేసే ఉండాలని తెలిపారు. ఆటో వెనుక భాగాన  ఎవరు కూడా ప్రయాణికులను కూర్చోబెట్టరాదని తెలిపారు. అధిక లోడుతో వాహనాలను నడపటం లేదా ప్రమాదకర స్థితిలో ప్రయాణికులను వాహనాలలో తరలించడంపై ప్రత్యేకంగా నిఘా ఉంచామని ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు అటువంటి వాహనాలను సీజ్ చేస్తామని ఎస్సై కోటేశ్వరరావు ఆటో డ్రైవర్లను తీవ్రంగా హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పోలీసులకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా రామకృష్ణ




అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 20):

కొత్తగా ఏర్పాటైన మార్కాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ తళ్ళం వెంకట రామకృష్ణారావు, కార్యదర్శిగా బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎం చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారిగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ బి.వి రంగయ్య, ఉపాధ్యక్షులుగా స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు, భూపని కాశయ్య పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్, రవ్వా హరినాథ్ బాబు, సహాయ కోశాధికారిగా ప్రముఖ వైద్యులు ఎం మాధవరావు, సర్వీస్ చైర్ పర్సన్ గా వి వెంకటరామిరెడ్డి, ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ గా, బి. కోటేశ్వరరావు, మెంబర్ షిప్ చైర్ పర్సన్ గా, కె. చెంచిరెడ్డి, క్లబ్ మార్కెటింగ్ చైర్ పర్సన్ గా షేక్ మహబూబ్ బాషా, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ గా ఎం శివప్రసాద్, పలువురు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు.



తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ


Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)